# సర్వమంగళ భద్రేశ్వరుని నిరాటంక ఇష్టావాప్తి

• కవికొండల వెంకట్రావు •

యుద్ధానంతరం శాంతి వుంటుందని, సౌఖ్యము వుంటుందని చాలామంది అనుకున్నారుగాని, సర్వమంగళ భద్రేశ్వరునకు "శాంతములేదు, సౌఖ్యము" లేదు. సన్యసిస్తే మేలనిపించింది. ఇంట్లో పెద్ద జంఝాటన వుందా అంటే అట్లాంటిది వున్నవాడు కాదు. జననిని తప్పిస్తే అతడు పోషించవలసిన మరోప్రాణి ఈ లోకంలో లేదు సర్వమంగళ భద్రేశ్వరునకు.

తల్లిదండ్రు లితగానికి ఇంత పెద్ద పేరుంచడంలో ఏకాభిప్రాయానికి వచ్చింది. "సోమలింగం" సామెతనుగాకుండా, పిండం కడుపున బడ్డాకే! తల్లి కలా వేవిళ్ళూ పిల్లడికిలా పేరూ అనుకొంది. ఏ కారణంచేతనో పుట్టేది మగశిశువు అనే నిర్ధారించుకున్నారు ఆ దంపతులు, వారిలో ఒకరికి నెల దప్పిందీ అని అనడంతోనే — మగవానికి నెల తప్పడమేమిటిలెండి — తప్పింది స్త్రీకే. కాని చిత్రమేమిటంటే, నిర్ధారించుకొన్నట్టు జరిగింది. జరిగినట్టుగానే అనుకొన్న నామధేయం వుంచారు. "సర్వా! సర్వమంగళా! సర్వమంగళ భద్రా! సర్వమంగళ భద్రేశ్వరా!" — ఎదిగే ఎదుగుతో పేరుకూడా క్రమశః పూరాగా వాడదొడగేరు.

ఇంత పొడుగుపేరు గలవాడు, ఒకరోజున తల్లెంత పిలిచినా పలుకలేదు. ఇంట్లోనే లేదు. వీధిలోకి వెళ్ళి గొంతుచించుకున్నా తల్లి కవిధి తప్ప మరొకటి ఎలుకపడలేదు. అప్పటికప్పుడే తండ్రి గతించి మూడేళ్ళయింది. తల్లి మతి చేసేది లేక కొడుకుపేరు అంతా విడిచిపెట్టి, కొసముక్క తన ముక్కూపిరిగా, "ఈశ్వరా! ఈశ్వరా" అని లోలో అనుకోసాగింది.

"ఈశ్వరుడన్నవాడు యుద్ధానికి ముందేమన్నా వుండివున్నాడేమోగాని, యుద్ధానంతరం లేడు" అన్నట్టు ఆమెకు ఈ లోకంలో కనిపించలేదు. ఆమె పరమేశ్వరా!'' అని అనుకుంది. ''పరమేశ్వరా!" అన్నా అంతే అనింది భోగట్టా.

ఇంట్లో గోడలమీద అన్నీ అక్షరాలే, అంతా చదువే, సర్వమంగళ భద్రేశ్వరుడున్నన్నాళ్లూను. కాని ఒక అక్షరం ఒకరం, ఒక అమ్మకయింది లేదు. ఒక అయ్యకు తెలిసిందిలేదు. వాడు కొడుకు కనబడకపోయినా కొడుకు వ్రాసిన గోడమీద్ది ముసద్దీగా ముసిలావిడకు తోచింది. వీరా వారా! అని చదువుకొన్నవారిని పిల్చి, "ఏమిటా వ్రాసింది? చదవండి" అని అడిగింది. "నిరుద్యోగం" "నిరుద్యోగం'' ''నిరుద్యోగం'' అని చదివారు. ''ముమ్మారు చదివినా వేమారు చదివినా ఆ వొక్కమాటే వ్రాశాడన్నారు.

''అయ్యో! నా నాయన బి. ఎ. ప్యాసయినాడు. హిందీలో విశారద అయినాడు. సంస్కృతంలో పంచ కావ్యాలు పఠించాడు. ఉరూ అలికాడు, ఓఢ్రం పులిమాడు, తమిళం తోమాడు, మా నాయన బంగాళాభాష అతి తుణంగా కఱచాడు. మా అయ్యకు భరతనాట్య భంగిమలన్నీ కరతలామలకాలే! బౌద్ధమత గ్రంథాలంటే అతి మోజు. 'పాలీ' అంటే తినపాలీ చివరపాలీ అని అనేవాడు. ఇలాంటి నా నాయన ఇన్నాళ్లూ గోడలమీద వ్రాసింది ఈ వొక్కమాటేనా?

"నిరుద్యోగం" అన్న పదమేనా ? అయ్యో! నా తండ్రీ నీ చదువూ నీ తెలివీ నీతో గలిపేసి వెళ్ళిపోయినావా? నన్ను నీకూడా తీసుకుపోక పోయినావా ? నన్ను పోషించేవాళ్ళెవరింక ? అయ్యో! నిరుద్యోగమా! అయ్యో! నిరుద్యోగమా! నివ్వెక్కడ దాపరించేవే మా నాయనకు- మా నాయన ఇంకా పెళ్ళి చేసుకుంటాడనుకున్నాను- కోడలొచ్చి నాకు వండిపెడుతుంది అని అనుకొన్నాను- వాళ్ళకోక కాయగాసి నా కళ్ళు ఫలించకపోతాయా అని అనుకున్నాను- నా తండ్రీ! సర్వమంగళభద్రేశ్వరా!'' అని అలా మూర్ఛబడిపోయింది ఆ వృద్ధురాలు-

మూగిన జనం ఏలా మూగారో అలాగే "లా''కు "ఏ"త్వం ఇచ్చి మాయమైపోయారు- నిజంగా ఆమెలో ప్రాణం లేదూ? లేకేం? వుంది! వుండిన్నీ ఆమెకు తెలిసిందికాదు ఆమె కుమారుని విషయమై! "ఈశ్వరా! పరమేశ్వరా!" అని అనుకొంటూ స్నానం చేసుకు, సాయించా సాయించనట్టు మంచిమాటు గావించుకు, ఆమె వీధుచ్చుకు, ఊరువిడిచి, పేరులేని దానిలా "మా యీశ్వరుణ్ణి చూచారా?" అని అడుగుతూ లోకసంచారం చేయబూనింది. దాని పేరే భిక్షాటన! దాని పేరే వెదకులాట!

ఒకనాడు, ఒక బస్సులో, డ్రైవరుసీటు వెనుక కమ్మీ, తన సీటువెనుక కమ్మీ ఒకటేగా రెండోమె తమీద కూర్చుని ప్రయాణంచేస్తూవున్నాడు సన్యాసివేషధారియై, కావిగుకూలం వేసుకు సర్వమంగళ భద్రేశ్వరుడు. ఆ సీటులోనే ఆ సన్యాసి ప్రక్కనే ఒకాయన వార్తాపత్రిక చదువుకుంటూ ఆసీనుడయివున్నాడు. సర్వమంగళ భద్రేశ్వరుని తల్లీ ఆదేబస్సు ఎక్కుతూ, వార్తాపత్రిక చాటు గావడంచే కుమారుణ్ణి కానలేదు. బస్సు రంయని పోతూవుంది.

డ్రైవర్ను సన్యాసి అడుగుతాడు తాను వెనక్కు తిరిగి, "ఏమండీ! డ్రైవరుగారూ! బస్సు నడపడం ఎన్నాళ్ళలో వస్తుందండీ? తమకు నెలకు ఎంతజీతం ఇస్తారండీ?'' అని. డ్రైవరు "తమరు సన్యసించినీన్నీ, ఇహలోకపు ప్రశ్నలు లౌకికంగా వేయడం నాకు ఆశ్చర్యంగావుంది" అని అన్నాడు



సన్యాసి "ఆశ్చర్యమెందుకు? నారుమాత్రం పొట్ట గడవొద్దు? ఏదో జీవనం నడవొద్దు?" అన్నాడు. ఈలోగా వార్తాపత్రిక చదువుతున్నాయన, సన్యాసి నుద్దేశించి "స్వామీజీ! ఈ కర్మగతి కారణం ఏమిటంటారు?" అని ఒక వార్త చూపించాడు. "సంగతి ఏమిటి?" అని అడిగాడు. "స్వామీజీ ఇంకా డ్రైవర్నే కంటూ, చెవులతోడి ప్రయాణీ కుడికేసి పంచి, తోడిప్రయాణీకుడు "పదేళ్ళపిల్ల బెంగుళూరులో కారుకు అడ్డపడితే, అది ఎక్కడ చచ్చిపోతుందో అని కారు తప్పించి, నడిపిస్తే, ఆ కారు ఒక చెట్టున ఢీకొట్టుకుని డ్రైవరు గియివరు అందరూ సఫాఅయినారట!" అన్నాడు తెనుగున. ముసలావిడ "నాయనా! మావాడూనా?" అంది అప్రయత్నంగా— సన్యాసి తల్లిని, వెంటనే ఇటు తిరిగి కన్నవాడై, "నేనిక్కడున్నానే అమ్మా!" అన్నాడు తల్లిని కావులించుకుంటూ— వారిద్దరిమధ్యా న్యూస్ ఆయన నలిగిపోతున్నాడు అన్న సంగతికూడా మఱచి.

న్యూస్ ఆయన తమరా కారులో వున్నారా?" అని ప్రశ్న! బస్సుడ్రైవరు 'తమరిదా ఆ కారు?" అని ప్రశ్న!

సర్వమంగళ భద్రేశ్వరుడు దేనికీ ఎవరికీ జవాబు చెప్పకుండా, తల్లితో కూడా దిగి చక్కాపోయాడు.

దారిలో తల్లికొడుకులో "నీవు వెళ్ళిపోయాక, నీవు మన యింట్లో గోడలమీద వ్రాసింది ఏమిటో అని అడిగితే అందరూ" నిరుద్యోగం, నిరుద్యోగం, నిరుద్యోగం! అనే చదివారు ఏమిట్రా?" అని అడిగింది. కొడుకు "అది నా ఆర్డర్" అన్నాడు.

తల్లి "నీ ఆర్డరైతే ఆర్డరు క్రింద సంతకమూ, హోదాముద్ర అవన్నీ వేసుకోవ్రా? వెఱ్ఱివాయనా!" అంది. కొడుకు "నెవర్ టూ లేట్! ఇప్పుడు వెడుతూనే క్రింద సంతకంచేసి పారేస్తాను, సర్వమంగళ భద్రేశ్వరా! అని." "తారీఖు?" "పుట్టిన తేదీ మైలిఖ్హా హూం!" అన్నాడు. తల్లి "హూం" అన్న కొడుకు ఊపిరికి ఉబ్బిపోతూ "తండ్రీ! నీది పుట్టినప్పటినుంచీ అదృష్ట జాతకమేరా! ఆ తేదీయే, నీ పుట్టిన నక్షత్రమే, నీసంతకంవెంట్రుని ఆర్డర్ మీద వుండవలసింది!" అంటూ సంతృప్తితో అనాపంచ ప్రాణాలువిడిచిపెట్టింది.

సర్వమంగళ భద్రేశ్వరుడు మఱి సన్యాసిగా వున్నా, మఱి బస్సు డ్రైవరైనా, మఱి ఆక్షేపణ పెట్టేవారుగాని ఆటంకపెట్టేవారుగాని ఈ ఊరేడులోకాలా లేరు!

